తత్ ప్రణమామి సదా శివలింగం



శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని బుధవారం శైవక్షేత్రాలు శివనామ స్మరణతో మార్మోగాయి. వేకువజాము నుంచే భక్తులు శివయ్య దర్శనానికి బారులుతీరారు. ముక్కంటీశ్వరునికి ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు చర్యలు తీసుకున్నారు. పలు ఆలయాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు. స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు భక్తులకు సేవలందించారు.

- సాక్షి నెట్‌వర్క్



జి.సిగడాం: మెట్టవలస కొండమీద బారులుతీరిన భక్తులు



శ్రీకాకుళం కల్చరల్: నక్కవీధిలో సామూహిక భజనలు



రణస్థలం: బంటుపల్లిలో అన్నప్రసాద వితరణ



ఎచ్చెర్ల: మురపాక శివాలయంలో పూజలు



శ్రీకాకుళం కల్చరల్: చిందత్తనాథ క్షేత్రంలో రుద్రహోమం చేస్తున్న దృశ్యం



జి.సిగడాం: వెంకయ్యపేట శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



గార: లంకపేట శివాలయం వద్ద బారులుతీరిన భక్తులు



అరసవల్లి క్షేత్రంలో మహాలింగార్చన



శ్రీకాకుళం కల్చరల్: బలగ ఉత్తరేశ్వరాలయంలో పూజలు



శ్రీకాకుళం కల్చరల్: తమ్మినాయుడుపేటలో చంద్రమౌళీశ్వరుడు



గార: శిమ్మపేట ఉమారామలింగేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



శ్రీకాకుళం అర్బన్: నాగావళి నదీతీరాన మహా కుంభాభిషేకం



ఎచ్చెర్ల క్యాంపస్: ధర్మవరంలో భజన కార్యక్రమం



శ్రీకాకుళం కల్చరల్: బలగ హరేరామ మందిరంలో మహన్యాసపూర్వక రుద్రాభిషేకాలు



జి.సిగడాం: మెట్టవలస కొండపై అన్నదానం



శ్రీకాకుళం కల్చరల్: సత్యసాయి పెద్ద మందిరంలో రుద్రాభిషేకాలు



రణస్థలం: జేఆర్‌పురంలో శివపార్వతుల కల్యాణం



శ్రీకాకుళం రూరల్: కల్లేపల్లి కొలువైన స్వామివారు



శ్రీకాకుళం రూరల్: స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): హడ్కోకాలనీలో శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం.



గార: శాలిహుండం వీరవసంతేశ్వరునికి అభిషేకం జరుగుతున్న దృశ్యం

క్లుప్తంగా

ముత్యాలమ్మ ఆలయంలో దీపారాధన

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని కాకివీధిలో వేంచేసిన గ్రామదేవత ముత్యాలమ్మ తల్లి ఆలయంలో బుధవారం దీపారాధన నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మార్చి 3 నుంచి హరేకృష్ణ ఉత్సవాలు

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో మార్చి 3వ తేదీ నుంచి 5 వరకు శ్రీకాకుళం ఇస్కాన్, శ్రీజగన్నాథ్ బలదేవ్ సుభద్ర మందిరం ఆధ్వర్యంలో హరేకృష్ణ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రతిరోజూ సాయంత్రం 5.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఉత్సవాలు జరుగుతాయన్నారు. ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా రామయ్య తండ్రి సంబరాలు

జి.సిగడాం: మండలంలోని సీతంపేట, పెంట, డీఆర్‌వలస, జి.సిగడాం, చెట్టుపొదిలాం తదితర గ్రామాల్లో రామయ్య తండ్రి ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో పెంట సర్పంచ్ పున్నాన సోనియ, అక్కలనాయుడు, పాపినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



శ్రీకాకుళం పాతబస్టాండ్: మెటీరియల్ సరిచూసుకుంటున్న సిబ్బంది



ఎచ్చెర్ల క్యాంపస్: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ గోపాలరావు తదితరులు

ఎచ్చెర్ల క్యాంపస్: ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి బీఆర్‌ఏయూలోని కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ బ్లాక్ (అన్నెపు పరుశురాం భవనం)లో ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలో మొత్తం 170 మంది ఓటర్లు ఉన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. పోలింగ్ కేంద్రం నిర్వహణ, భద్రత ఏర్పాట్లను ఎచ్చెర్ల తహసీల్దార్ బి.గోపాలరావు, ఎస్‌ఐ వి.సందీప్‌కుమార్, ఆర్‌ఐ జి.శ్రీనివాసరావు బుధవారం పరిశీలించారు. తక్కువ ఓటర్లు ఉన్నందున త్వరితగతిన పోలింగ్ పూర్తవుతుందని అధికారులు భావిస్తున్నారు.

పోలింగ్ మెటీరియల్ అందజేత

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ మెటీరియల్‌ను శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ అధికారి కె.సాయి ప్రత్యూష బుధవారం సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోలింగ్ మెటీరియల్‌ను పంపిణీ చేసిన స్థలంలోనే సరి చూసుకోవాలన్నారు. డివిజనల్ పరిధిలో పీవో, ఏపీవో, సూక్ష్మ పరిశీలకులు కలిపి మొత్తం 109 మంది పోలింగ్ సిబ్బంది సేవలు వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. జోనల్ ఆఫీసర్లు-8, రూటు ఆఫీసర్లు-8 మందిని నియమించామన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీల్లో సిక్కోలు జోరు

శ్రీకాకుళం న్యూకాలనీ: రాష్ట్రస్థాయి అండర్-19 బాలుర హ్యాండ్‌బాల్ పోటీల్లో శ్రీకాకుళం జిల్లా మరోసారి సత్తాచాటింది. కర్నూలు జిల్లా వేదికగా జరిగిన పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచింది. జిల్లా జట్టుకు కోచ్, మేనేజర్లుగా ఎల్.ఢిల్లేశ్వరరావు, లక్ష్మణరావులు వ్యవహరించారు. రాణింపుపై హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సుంకరి కృష్ణకుమార్, ప్రధాన కార్యదర్శి ఎంఎస్ చంద్రశేఖర్, కె.రవిశేఖర్, గురుగుబెల్లి రాజశేఖర్, ఆర్.సతీష్‌రాయుడు, డి.ఈశ్వరరావు, డీఎస్‌డీవో శ్రీధర్‌రావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



ట్రోఫీ అందుకుంటున్న జిల్లా జట్టు

పత్తి రైతు కుదేలు..!

- మద్దతు ధర లేకపోవడంతో ఇబ్బంది
- నష్టాలు తప్పవని ఆందోళన

జి.సిగడాం:

ఈ ఏడాది అధిక లాభాలు వస్తాయని ఆశించిన పత్తిరైతు మద్దతు ధర లేకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నాడు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట నష్టాలు మిగుల్చుతుందని భయాందోళనకు గురవుతున్నారు. మండలంలోని బాతువ, పెనసాం, జి.సిగడాం, ముషినివలస, జాడ, పెంట, గెడ్డ కంచరాం తదితర ప్రాంతాల్లో సుమారు 100 ఎకరాల్లో రైతులు పత్తిపంటను పండిస్తున్నారు. ప్రభుత్వం వీరికి ఎటువంటి సహకారం అందించనప్పటికీ పంటపండితే లాభాలు వస్తాయనే ఆశతో ముందుకు సాగారు. ఎకరా పొలంలో రూ.22 వేలు పెట్టుబడి పెడితే 5 నుంచి 8 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని ఆశించారు. అయితే క్వింటా ధర ఇదివరకు రూ.6 వేలు నుంచి రూ.7 వేలు వరకు పలకడంతో లాభసాటిగా ఉండేది. కానీ ప్రస్తుతం ప్రభుత్వం పత్తి కొనుగోలు చేయకపోవడంతో దళారులు నచ్చినంత ఇచ్చి కొనుగోలు చేస్తున్నారు. దీంతో నష్టాలు తప్పేలా లేవని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో ప్రస్తుతం క్వింటా ధర రూ.4 వేలకు పడిపోయిందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



పత్తిని తూకం వేస్తున్న వ్యాపారులు

మద్దతు ధర కల్పించాలి

ఈ ఏడాది నేను రెండు ఎకరాల్లో పత్తి పండించాను. పండిన పంటకు మద్దతు ధర దొరకడం లేదు. ప్రభుత్వం పత్తి రైతులపై నిర్లక్ష్యం వహించడంతోనే ఈ దుస్థితి నెలకొంది. కనీసం పెట్టుబడులు కూడా రావడం లేదు. కౌలు రైతుల పరిస్థితి మరీ అధ్వానంగా ఉంది. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేని పరిస్థితి నెలకొంది.

– తొత్తడి రామారావు, రైతు, పెనసాం

కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశాం

పత్తి రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం రాజాంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసింది. రైతులు దళారులను ఆశ్రయించకూడదు. నేరుగా కొనుగోలు కేంద్రంలో పత్తిని విక్రయించాలి. అప్పుడే రైతుకు మద్దతు ధర వస్తుంది. ప్రభుత్వం ప్రకటించిన ధర రైతులకు చెల్లిస్తారు.

– వై.శారద, ఏవో, జి.సిగడాం



లారీలకు ఎత్తుతున్న దృశ్యం